TELUGU & ENGLISH డిజిటల్ మీడియా | FAST NEWS | VIDEO NEWS | e-PAPER | DIGITAL SERVICES • 24/7

టీ-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం ... 24/7 ప్రజా సేవలో...

వార్తలు | వీడియోలు | ఫోటోలు | ఇంటర్వ్యూలు | ప్రజా సమస్యలు | ప్రత్యేక కథనాలు | విశ్లేషణలు

epaper,www.tmedia.net.in | YouTube | facebook

బుధవారం 04/11/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

స్కూల్ బస్సులో షార్ట్ సర్క్యూట్..

⏭ 20 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం

టీ మీడియా, నవంబర్ 3, తూ.గో. జిల్లా:

దేవరపల్లిలో ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. పాఠశాల నుంచి దేవరపల్లికి విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సులో ప్రమాదం చోటుచేసుకుంది. రన్నింగ్‌లో ఉన్న బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. వెంటనే వాహనాన్ని నిలిపివేయగా..



స్థానికులు పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టారు. 20 మంది విద్యార్థులను బస్సు నుంచి కిందికి దించారు. వారందరినీ సురక్షితంగా రక్షించారు.

ఒకే వేదికపై నిరసనలంటే ఎలా?




⏭ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

టీ మీడియా,నవంబర్3, ఢిల్లీ బ్యూరో:

పండుగల సీజన్‌లో నిరసనల పేరుతో ఒకే ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నప్పటికీ, వాటికి నిర్దిష్ట సమయంతోపాటు కాలపరిమితి ఉండాలని పేర్కొంది. రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాల వారు కూడా తమ సమస్యలపై నిరసన తెలిపేందుకు అవకాశం ఉండాలని వ్యాఖ్యానించింది. దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కొనసాగుతున్న ఆందోళనల వల్ల వ్యాపారాలు (మిగతా 2లో)

ఏపీ మున్సిపల్ ఎన్నికలల్లో కూటమి పార్టీల హవా



⏭ టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా హర్షం

⏭ మంత్రి లోకేశ్ ఆసక్తికర పోస్టు

టీ మీడియా, నవంబర్ 3, అమరావతి:


ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కూటమి పార్టీల హవా కొనసాగుతోంది. పురపాలికలు, నగరపాలికల ఓట్ల లెక్కింపు తుది దశకు చేరుకోర్సీపీ ఘోర పరాజయంగా ఇప్పటివరకూ వెలువడిన ఫలితాల్లో మూడు పార్టీలు అద్భుత ఫలితాలను సాధించాయి. ఎన్నికలు జరిగిన మొత్తం 13 కార్పొరేషన్లలో కూటమి పార్టీలు 12 చోట్ల పాగా వేసే దిశగా సాగుతున్నాయి. గుంటూరు మేయర్‌గా టీడీపీ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీఅపర్ణ గెలిచారు. మచిలీపట్నం మేయర్‌గా టీడీపీ అభ్యర్థి షేక్ అబ్దుల్లా అబీదా విజయం సాధించారు. తిరుపతి మేయర్‌గా టీడీపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస ప్రసాద్ గెలిస్తే చిత్తూరు మేయర్‌గా టీడీపీ అభ్యర్థి కఠారి హేమలత జయభేరి మోగించారు. కర్నూలు మేయర్‌గా టీడీపీ అభ్యర్థి విజయ ప్రత్యూష విజయం సాధించారు.విజయనగరం, విశాఖ, నెల్లూరు, కడపలో తెలుగుదేశం అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. తుపాను కారణంగా ఒంగోలు కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపు ఆలస్యమవుతోంది. విజయవాడ, ఏలూరులో జనసేన అభ్యర్థులు వంగవీటి రాధాకృష్ణ, రెడ్డి అప్పలనాయుడు ఆధిక్యంలో ఉన్నారు. అనంతపురంలో వైఎస్సార్సీపీ, బీజేపీ మధ్య గట్టి పోటీ నడుస్తోంది.మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గెలుపుగా మాత్రమే కాకుండా, తమపై ఉంచిన మరింత పెద్ద బాధ్యతగా భావిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. రెండున్నరేళ్లుగా ప్రజాప్రభుత్వం సుపరిపాలనకు ప్రజలు అందించిన ఆశీర్వాదంగా ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్టు పెట్టారు.

17 పురపాలికలు ఏకగ్రీవం

మున్సిపాలిటీలు, నగర (మిగతా 2లో)



ఐటీ ఉద్యోగులకు అలర్ట్..



GOVERNMENT OF TELANGANA STATE
POLICE DEPARTMENT

Office of the Jt. Commissioner of Police, Traffic, Cyberabad.

No: 303/T4/Traffic Admin/Cyb/2026, Dated: 03.11.2026

TRAFFIC ADVISORY

In view of the prevailing intermittent weather conditions and unexpected moderate to heavy rainfall which has been forecast for 03.11.2026 to 05.11.2026, this advisory is being issued to all IT companies and organisations operating within the Cyberabad area, keeping in view the safety and well-being of employees, business continuity, the possibility of severe traffic congestion, and the need to ensure the uninterrupted movement of emergency services.

IT companies and organisations are requested to consider implementing staggered early logout starting from 2 PM from 03.11.2026 to 05.11.2026, so as to minimise travel-related risks, reduce pressure on road infrastructure, and support the smooth functioning of essential services during adverse weather conditions. Also, as the rains are expected during afternoon to late evening hours, it is requested that the staggered logouts may be completed early, preferably by 4 PM. Additionally, it is also advised that the option of Work From Home (WFH) may be utilised for these 3 days as an alternative option.

It is hereby requested to intimate us through email (cybtpc@gmail.com) of your IT Companies/organization's location and the early logout timings that respective organizations plan to follow for us to have adequate traffic management in place.

We appreciate your understanding and cooperation in this matter.

Joint Commissioner of Police, Traffic, Cyberabad.

⏭ 3 రోజులు వర్క్‌ఫ్రం హోమ్

టీ మీడియా,నవంబర్3, హైదరాబాద్ బ్యూరో :

హైదరాబాద్‌లో మంగళవారం నుంచి గురువారం వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. వర్షాల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ రద్దీ పెరగకుండా, ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఐటీ కంపెనీలు, ఇతర సంస్థలకు కీలక సూచనలు జారీ చేశారు.మంగళవారం విడుదల చేసిన అడ్వైజరీలో భాగంగా.. మూడు రోజుల పాటు ఐటీ కంపెనీలు ఉద్యోగులకు దశలవారీగా ముందుగానే లాగ్‌అవుట్ సౌకర్యం కల్పించాలని పోలీసులు కోరారు. మధ్యాహ్నం 2 గంటల నుంచే ఉద్యోగులను విడతలవారీగా ఇళ్లకు పంపించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియను వీలైనంత వరకు సాయంత్రం 4 గంటలలోపు పూర్తి చేయాలని తెలిపారు. మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రతికూల (మిగతా 2లో)

మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు

⏭ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

టీ మీడియా,నవంబర్3, హైదరాబాద్ బ్యూరో:

తుమ్మిడిహట్టి బ్యారేజ్?పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే జరిగిన ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు.

సర్వే చేయించుకున్నా అభ్యంతరం లేదు

మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం



అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. (మిగతా 2లో)

రేషన్ బియ్యం పాలిష్ చేసి, బ్రాండెడ్ సంచుల్లో నింపి



⏭ 2 కిలోల వరకు తొలగించి విక్రయాలు

టీ మీడియా, నవంబర్ 3, హైదరాబాద్ బ్యూరో:

బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్న కొద్దీ వ్యాపారుల అక్రమాలు, అవకతవకలు పెరిగిపోతున్నాయి. ధరల పెరుగుదలను ఆసరాగా తీసుకుని నాసిరకం బియ్యాన్ని అధిక ధరలకు అమ్ముతున్నారు. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, బ్రాండెడ్ (మిగతా 2లో)

మొబైల్‌లో నెట్‌వర్క్ లేక ప్రజల అవస్థలు (మిగతా 2లో)

మెప్మా అదనపు డైరెక్టర్ నివాసంలో ఏసీబీ సోదాలు



⏭ ఆస్తుల పత్రాలు, కీలక ఆధారాలు స్వాధీనం

టీ మీడియా, నవంబర్ 3, హైదరాబాద్ బ్యూరో:

మెప్మా అదనపు మిషన్ డైరెక్టర్ నల్లబోతు యాదగిరిరావు నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం తెల్లవారు జామున ఆకస్మిక సోదాలు నిర్వహించారు. హైదరాబాద్?తో పాటు సూర్యాపేట వంటి పలు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి (మిగతా 2లో)



మొబైల్‌లో నెట్‌వర్క్ లేక ప్రజల అవస్థలు

● ఇంటర్నెట్, కాల్స్ కోసం

నేపాల్ సిమ్ కార్డులు వాడకం

టీ మీడియా,నవంబర్3, ఢిల్లీ బ్యూరో:

భారత్ 5జీ మొబైల్ నెట్‌వర్క్‌తో దూసుకెళ్తోంది. ఈ క్రమంలో పల్లెల్లోని ప్రజలు సైతం వేగవంతమైన ఇంటర్నెట్‌ను పొందుతున్నారు. అయితే ఉత్తరాఖండ్ సరిహద్దు జిల్లా అయిన పితోర్‌గఢ్‌లోని వ్యాస్ లోయలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. అక్కడ ప్రజలు మొబైల్ నెట్‌వర్క్, విద్యుత్ సరఫరా సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో పొరుగు దేశమైన నేపాల్ సిమ్ కార్డులను వాడుతున్నారు. అనేక ప్రాంతాల్లో భారతీయ టెలికాం కంపెనీల టవర్లు లేవు. ఒకవేళ టవర్లు ఉన్నా సిగ్నల్స్ సరిగ్గా రాకపోవడం వల్ల నేపాలీ మొబైల్ నెట్‌వర్క్‌లపై సరిహద్దు గ్రామాల ప్రజలు ఆధారపడుతున్నారు.

పొరుగు దేశ సిమ్‌లపై ఆధారపడిన ప్రజలు

వ్యాస్ లోయలోని గుంజి, నాభి, కుటి, రోంగ్‌కాంగ్ వంటి సరిహద్దు గ్రామాల్లో టెలికమ్యూనికేషన్ ఒక పెద్ద సవాల్‌గా మారింది. సరైన మొబైల్ నెట్‌వర్క్ లేకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు తమ కుటుంబాలతో ఫోన్‌లో మాట్లాడలేకపోతున్నారు. మెడికల్ ఎమర్జెన్సీ లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లోనూ తమ వారిని సంప్రదించడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ డిజిటల్ యుగంలో ఈ ప్రాంతవాసులు సాధారణ ఫోన్ కాల్స్ చేయడానికి, ఇంటర్నెట్ వాడటానికి కూడా పొరుగు దేశపు నెట్‌వర్క్‌పై ఆధారపడాల్సి వస్తోంది.

టూరిజంపై తీవ్రమైన ప్రభావం

మొబైల్ నెట్‌వర్క్ సమస్య పర్యాటక రంగంపై కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. ప్రతి ఏటా భారత్, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో యాత్రికులు, టూరిస్టులు ఆదికైలాశ్, పార్వతీ కుండ్, ఓం పర్వత్‌లను దర్శించడానికి వ్యాస్ లోయకు వస్తారు. అయితే మొబైల్ నెట్‌వర్క్ సమస్య కారణంగా పర్యటకులు ఇబ్బందులు పడుతున్నారు. తమ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడలేకపోతున్నారు. అంతేకాకుండా



వారు యాత్రలో తీసిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేయలేకపోతున్నారు. తత్ఫలితంగా పర్యాటకం దెబ్బతినే అవకాశం ఉందన వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

కరెంట్ కష్టాలు కూడా!

మొబైల్ నెట్‌వర్క్ మాత్రమే కాకుండా విద్యుత్ సరఫరా సమస్య కూడా వ్యాస్ లోయలోని గ్రామాలను ఇబ్బందులకు గురిచేస్తోంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల మొబైల్ ఫోన్‌లను ఛార్జ్ చేయడం నుంచి ఇతర రోజువారీ అవసరాలు తీర్చుకోవడం వరకు ప్రతి దానికీ ఆటంకం కలుగుతోంది. మొబైల్ నెట్‌వర్క్, విద్యుత్ సరఫరా సమస్యలు రెండూ కొనసాగుతుండటంతో ఈ సరిహద్దు ప్రాంతంలోని ప్రజలకు ఆధునిక సౌకర్యాల ప్రయోజనాలు చాలా వరకు అందుబాటులో లేకుండా పోయాయి.సరిహద్దు గ్రామాల ప్రజలుగా తరచుగా ఇంటర్నెట్ వాడటానికి నేపాల్ సిమ్ కార్డులను తీసుకుంటున్నారని స్థానిక యువకుడు శుభమ్ పేర్కొన్నారు. భారతీయ నెట్‌వర్క్ సేవలను బలోపేతం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా, స్థానిక సీనియర్ జర్నలిస్ట్ తేజ్ సింగ్ గునియాల్ సైతం ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను తగినంతగా బలోపేతం చేయడం లేదని, దీంతో ప్రజలు నేపాల్ టెలికమ్యూనికేషన్ సేవలపై ఆధారపడవలసి వస్తోందని అన్నారు. ఈ ప్రాంతంలో జియో, బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కవరేజీని మెరుగుపరచాలని ఆయన పిలుపునిచ్చారు.

బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఓ ఏమన్నారంటే?

ఈ పరిస్థితిపై ధార్చులా ప్రాంతానికి చెందిన బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఓ అరవింద్ కుమార్ స్పందించారు. ప్రస్తుతం ఛియాలేఖ్, నాభి, కాలాపాని ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే గుంజిలో విద్యుత్ సదుపాయం లేకపోవడం వల్ల నెట్‌వర్క్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ఇతర ప్రాంతాలకు కూడా తమ సంస్థ సేవలను విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు. మరోవైపు, మారుమూల వ్యాస్ లోయలో గ్రిడ్ లైన్లు వేసే పనిని ఇంధన శాఖ ప్రస్తుతం చేపడుతోందని ధార్చులా ఎస్‌డీఎం ఆశిశ్ జోషి అన్నారు. అన్ని గ్రామాలను పవర్ గ్రిడ్‌కు అనుసంధానించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, త్వరలోనే విద్యుత్ సరఫరాను అందిస్తామని స్పష్టం చేశారు.

ఏపీ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీల హవా

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీల్లోనూ కూటమి పార్టీలు దూసుకెళుతున్నాయి. 17 పురపాలికలు ఇప్పటికే ఏకగ్రీవం కాగా అందులో తెలుగుదేశం 15, జనసేన, బీజేపీ ఒక్కో చోట పాగా వేశాయి. మిగతా 70 చోట్ల ఛైర్ పర్సన్ అభ్యర్థులకు ఎన్నికలు జరగ్గా ఇప్పటి వరకు తెలుగుదేశం 54 చోట్ల విజయం సాధించింది. 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. 17 పురపాలికల్లో జనసేన ఇప్పటికే జయభేరి మోగించింది. 1 చోట ఆధిక్యంలో కొనసాగుతోంది. బీజేపీ 4 చోట్ల గెలుపొందింది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ ఘన విజయం సాధించింది. కుప్పంలోని 32 వార్డులకు 31 చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలిచారు. కుప్పం మున్సిపల్ ఛైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి ఎస్.రాజకుమార్ 15 వేల 536 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నపిఠాపురం పురపాలకసంఘంలో జనసేన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి దానం లాజర్‌బాబు 8 వేల 944 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పిఠాపురంలోని 36 వార్డుల్లో జనసేన 19, టీడీపీ 5, బీజేపీ 1 చోట గెలిచాయి. ఆదోనిలో జనసేన తిరుగుబాటు అభ్యర్థి స్వప్న విజయం సాధించారు.

వైఎస్సార్సీపీ ఘోర పరాజయం

మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఆ పార్టీ అధినేత జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలోనే ఆ పార్టీ చిత్తుగా ఓడిపోయింది. పులివెందులలోని 40 వార్డుల్లో 37 చోట్ల కూటమి పార్టీలు గెలిచాయి. కేవలం 3 వార్డుల్లోనే వైఎస్సార్సీపీ విజయం సాధించింది. పులివెందుల మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి గీతాకుమారి 13 వేల 875 ఓట్ల మెజార్టీతో జయభేరి మోగించారు. నందికొట్కూరులో గెల్చిన వైఎస్సార్సీపీ, బేతంచర్ల, నాయుడుపేటలో ముందంజలో ఉంది. సాలూరు, నెల్లిమర్లలో స్వతంత్ర అభ్యర్థులు లీడ్‌లో కొనసాగుతున్నారు. తుపాను కారణంగా చీరాల మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును ఈ నెల 6వ తేదీకి వాయిదా వేశారు. విజయవాడ, విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నికలకు నోటిఫికేషన్

విజయవాడ, విశాఖపట్నం (జీవీఎంసీ) మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎన్నికల నిర్వహణకై మేయర్, సభ్యులకు నవంబర్ 4న ఆయా జిల్లాల కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్లోటీసులుఅందజేయనున్నారు. నవంబర్ 9న ఉదయం 11 గంటలకు డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా హర్షం

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంపై టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కూటమి అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను చూసి ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. 92 మున్సిపాలిటీల్లో దాదాపు 95 శాతం సీట్లలో కూటమి ఘన విజయం సాధించిందని తెలిపారు. కార్యకర్తల కష్టానికి, కూటమి నాయకత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనమని పల్లా సంతోషం వ్యక్తం చేశారు. ఉయ్యూరు మున్సిపాలిటీ టీడీపీ కైవసం.. శ్రేణుల సంబరాలు

ఉయ్యూరు టీడీపీ కైవసం

కృష్ణాజిల్లా : ఉయ్యూరు మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. టీడీపీ గెలుపుపై ఉయ్యూరులో పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆ పార్టీ కార్యాలయం వద్ద నేతలు, కార్యకర్తలు భారీగా సంబరాలు చేసుకున్నారు. స్వీట్స్ పంచుతూ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడారు.

కుప్పంలో టీడీపీ జైత్రయాత్ర

. చిత్తూరు జిల్లా కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్ చేసింది. కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. మొత్తం 32 వార్డుల్లోనూ తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపొందారు. అన్ని వార్డులను టీడీపీ కైవసం చేసుకుంది. కుప్పంలో వైసీపీకి ఒక్క వార్డు కూడా దక్కని పరిస్థితి. కుప్పంలో టీడీపీ సాధించిన విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పలుచోట్ల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు.

ఒకే వేదికపై నిరసనలంటే ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతింటున్నాయని వ్యాపార సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా మంగళవారం నాడు న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది.సీఈసీకి వ్యతిరేకంగా, ఓట్ చోరీ ఆరోపణలపై ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనల కారణంగా పండుగల సమయంలో వ్యాపారాలు నష్టపోతున్నాయని వ్యాపార సంఘాలు ఇటీవల కోర్టును ఆశ్రయించాయి. ఆందోళనలను నిలిపివేయాలని, పండుగల సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరాయి. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది.

'ఒకే వేదికపై ఎల్లకాలం నిరసనలు ఎలా?'

విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక నిరసన కోసం కేటాయించిన ప్రాంతాన్ని ఎల్లకాలం ఒకే వర్గం ఆధీనంలో ఉంచుకోవడానికి వీల్లేదని అన్నారు. అలా అయితే ఇతర సమస్యలపై ఆందోళనలు చేయాలనుకునే రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వాటికి నిర్దిష్ట సమయం, కాలపరిమితి ఉండాలని స్పష్టం చేశారు. నిరసనలకు అనుమతి ఇచ్చినంత మాత్రాన ఆ ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒక నిరసనకు కేటాయించిన సమయం ముగిసిన తర్వాత ఇతర వర్గాలకు కూడా ఆ ప్రాంతాన్ని వినియోగించుకునే అవకాశం ఉండాలని వ్యాఖ్యానించింది.

వ్యాపారాలు దెబ్బతింటున్నాయన్న వ్యాపార సంఘాలు

కిరాణా వ్యాపారుల సంఘం సహా పలు వ్యాపార సంస్థలు ఆ పిటిషన్?ను దాఖలు చేశాయి. వాటి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. రామ్?లీలా మైదానం పరిసర ప్రాంతాల్లో సుమారు 50 లక్షల మంది నివసిస్తున్నారని సుప్రీంకోర్టుకు వివరించారు. నిరసనల కారణంగా దుకాణాలన్నీ మూతపడుతున్నాయని, వ్యాపార కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. పండుగల సమయంలో వ్యాపారులకు ఇది తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని తెలిపారు.దిల్లీలోని కన్నాట్ ప్లేస్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో కూడా వ్యాపార కార్యకలాపాలు దెబ్బతిన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. రానున్న రెండు నెలలపాటు నిరసనలపై ఆంక్షలు విధించాలని వ్యాపార సంఘాల తరఫున కోరినట్లు వాదనలు జరిగాయి. అయితే నిరసనల వల్ల నష్టం జరుగుతోందని ఆరోపిస్తున్న వ్యాపార సంఘాలు తమ పిటిషన్?లో ఆందోళనలు నిర్వహిస్తున్న సంస్థలను కూడా ప్రతివాదులుగా చేర్చాలని సుప్రీంకోర్టు సూచించింది. నిరసనలకు సంబంధించిన అన్ని వర్గాలను విచారణలో భాగం చేయకుండా ఆ అంశంపై నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని అభిప్రాయపడింది.

మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామని చెప్పారు. భూముల ముంపుపై మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి శ్రీధర్, ఈఎన్‌సీ రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గతంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణమే అజెండాగా ముంబయిలో గత నెల 26న మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ప్రాధాన్యతను, కలిగే లాభాలను మహారాష్ట్ర సీఎంకు వివరించారు. భేటీ తరువాత పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్ల వరకే అని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.అయితే రేవంత్ సర్కార్ నిర్మాణం 152 మీటర్ల ఎత్తు వరకు ఉండాలని కోరుకుంటున్నారు. అయితే దీనికి మహా సర్కార్ గతంలోనే నిరాకరించింది. 148 మీటర్ల వరకు అయితే పునరాలోచిస్తామని భేటీలో ఆ రాష్ట్ర సీఎం హామీ ఇచ్చారు. జలాశయం నిర్మాణం వలన మహారాష్ట్రలో మునిగిపోయే ప్రాంతాల రైతులకు పరిహారం అందించేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు సర్వే చేసేందుకు ఓ కమిటీని నియమించారు.

రేషన్ బియ్యం పాలిష్ చేసి, బ్రాండెడ్ సంచుల్లో నింపి

(మొదటి పేజీ తరువాయి)

సంచుల్లో నింపి విక్రయిస్తున్నారు. మరికొందరు బియ్యాన్ని 2 కిలోల వరకు తొలగించి విక్రయాలు చేస్తున్నారు. బియ్యం దుకాణాలపై ఎక్కడ దాడులు చేసినా అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతుండటమే ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది.

పదుల సంఖ్యలో కేసులు నమోదు

గత కొన్ని రోజులుగా హైదరాబాద్? నగరంలో బియ్యం విక్రయాలపై పౌర సరఫరాల శాఖ తనిఖీలు చేస్తోంది. ఈ నేపథ్యంలో పదుల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. సాధారణ బియ్యాన్ని ప్రీమియం బ్రాండ్ల పేరుతో కొందరు వ్యాపారులు అమ్ముతున్నారు. ధరలను ఇష్టానుసారంగా పెంచుతున్నారు. పేదలకు తక్కువ ధరలకు అందిస్తున్న నాణ్యమైన బియ్యాన్ని వ్యాపారులు తక్కువ ధరలకు సేకరిస్తున్నారు. ఈ బియ్యాన్ని పాలిష్ చేసి కొత్త బ్రాండ్ల పేరుతో అమ్ముతున్నారు. సాధారణ బియ్యానికి ప్రీమియం ధరలు వసూలు చేస్తున్నారు.

రెండు కిలోలు తక్కువ

హైదరాబాద్‌లో ఎలాంటి లైసెన్సు లేకుండా బియ్యం వ్యాపారం సర్వసాధారణంగా మారింది. మార్కెట్లో భారీగా అమ్ముడుపోయే ప్రీమియం బియ్యాన్ని విక్రయించే ఓ కంపెనీకి చెందిన బస్తాలను తనిఖీ చేయగా, వాటిలో 26 కిలోలకు రెండు కిలోలు తక్కువగా ఉండటం గమనార్హం. అనేక తూకాల యంత్రాలు ధ్రువీకరించనివి కావడం గమనార్హం. బియ్యం బస్తాలపై కంపెనీ పేరు, బియ్యం రకం, ప్యాకింగ్ సహా ఇతర ప్రాథమిక వివరాలు లేవు. తనిఖీలు పెంచినప్పటికీ బియ్యం అక్రమాలు తగ్గడం లేదు.

మెప్మా అదనపు డైరెక్టర్ నివాసంలో ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరుగుతున్నట్లు సమాచారం.

ఆస్తుల పత్రాలు, కీలక ఆధారాలు స్వాధీనం

ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం హైదరాబాద్ ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీలో యాదగిరిరావు నివాసానికి తెల్లవారుజామునే చేరుకుని తనిఖీలు చేపట్టింది. యాదగిరిరావుపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ఆస్తులకు సంబంధించిన పత్రాలు, ఇతర కీలక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారీగా వ్యవసాయ భూములు, బంగారు ఆభరణాలు, భవనాలు మొత్తంగా ఇలా స్థిర, చరాస్తులు భారీగానే పోగేసినట్లు తెలుస్తోంది. ఏసీబీ సోదాలు పూర్తయిన తర్వాతే ఆస్తుల వివరాలు, ఇతర కీలక అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మెప్మా అంటేపట్టణ ప్రాంత పేదరిక నిర్మూలన సంస్థ. గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ పనిచేస్తుంది.

ఏసీబీకి చిక్కిన మరో అధికారి

సంగారెడ్డి జిల్లాలో ఏసీబీ మరో ప్రభుత్వ ఉద్యోగిని పట్టుకుంది. సదాశివపేట మండల వ్యవసాయాధికారి రమేశ్ స్థానిక ఎరువుల వ్యాపారి వద్ద రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. మొదటగా రూ.30 వేలు లంచం డిమాండ్ చేయగా ఇంతకు ముందే రూ.10 వేలు ఇచ్చారు. నేడు మరో రూ.20 వేలు తీసుకుంటుండగా పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు రమేశ్?ను పట్టుకున్నారు.

అధికార దుర్వినియోగం అడ్డగొలుగు సంపాదన

అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అక్రమంగా సంపాదిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో ఏడాది కాలంగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గుబులు పుట్టిస్తోంది. ఈ జాబితాలోనే హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ, డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డి, టీజీ రెడ్‌కో డివిజనల్ ఇంజనీర్ ముత్యం వెంకటరమణ, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బాచు రవీందర్, ఆర్?అండ్?బీ ఈఎన్సీ మోహన్ నాయక్, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. నరహరి రావు, తహసీల్దార్? శ్రీనివాస్ రెడ్డి, జలమండలి జనరల్ మేనేజర్ అనంత లక్ష్మీ కుమార్ వంటి అధికారులు వందల కోట్ల అవినీతికి పాల్పడి ఏసీబీకి చిక్కారు. వీరి నివాసాల్లో తీసే కొద్ది వందల కోట్లు బయటపడ్డాయి. ఈ క్రమంలో ఏసీబీ మరింత దూకుడుగా వ్యవహరిస్తూనే ఉంది.

ఐటీ ఉద్యోగులకు అలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణ పరిస్థితుల్లో ఉద్యోగులు ప్రయాణించే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడం, రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడిని నియంత్రించడం ఈ సూచనల ప్రధాన ఉద్దేశమని పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా సంస్థల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చూడటంతో పాటు అత్యవసర సేవలకు చెందిన వాహనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మరోవైపు, ఈ మూడు రోజుల పాటు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని ఐటీ సంస్థలకు సూచించారు. అవసరమైతే కార్యాలయాలకు రావాల్సిన ఉద్యోగుల సంఖ్యను తగ్గించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.అలాగే, ట్రాఫిక్ నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు చేసేందుకు ఐటీ కంపెనీలు, ఇతర సంస్థలు తమ కార్యాలయాల చిరునామాలు, ఉద్యోగులకు అమలు చేయనున్న ముందస్తు లాగ్‌అవుట్ సమయాల వివరాలను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పంపించాలని కోరారు. ఇందుకోసం ఎఎవీతీ-ఎఎఏస్త్రఎఖఅశ్రీ.ఎశీఎ అనే ఈ-మెయిల్ చిరునామాకు వివరాలు పంపించాలని సూచించారు.వర్షాల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రయాణ ప్రమాదాలు తగ్గించేందుకు ఐటీ సంస్థలు పోలీసుల సూచనలను పాటించాలని అధికారులు కోరారు.

మినీ ట్యాంక్ బండ్ గా కమలాపూర్ చెరువు :ఎమ్మెల్యే

టీ మీడియానవంబర్ 3, నారాయణఖేడ్ :

మనూర్ మండలములోని కమలాపూర్ చెరువు అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దారం శంకర్ సెట్ , మున్సిపల్ కో ఆప్షన్ ,గ్రామస్తులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



కార్యాలయంలోకి తాచుపాము ఎంట్రీ



⏭ సిబ్బందిని పరుగులు పెట్టించింది!

టీ మీడియా,నవంబర్3, జయశంకర్ భూపాలపల్లి:

జిల్లాలోని ప్రభుత్వ ఓ కార్యాలయంలో తాచుపాము హల్చల్ చేసింది. కిటికీల నుంచి కార్యాలయంలో లోపలికి ప్రవేశించిన పాము సిబ్బందిని పరుగులు పెట్టించింది. ప్రాణ భయంతో వణికిపోయిన ఆ కార్యాలయం సిబ్బంది.. స్నేక్ క్యాచర్ వచ్చి పామును పట్టిన తర్వాత ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగింది. కిటికీల నుంచి పాము తహసీల్దార్ కార్యాలయంలోకి చొరబడింది. కార్యాలయంలో సుమారు గంటకు పైగా పాము కలకలం సృష్టించింది. విధుల్లో నిమగ్నమై ఉన్న సిబ్బందికి పాము కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. భయంతో పరుగులు పెట్టారు. పాము హల్చల్ చేయడంతో కొంతసేపు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో టెన్షన్ వాతావరణం నెలకొంది.వెంటనే స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించడంతో ఆయన కార్యాలయానికి చేరుకుని పామును సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం పామును సంచిలో బంధించి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

ఆర్టీసీ బస్సు - డీసీఎం వ్యాన్ ఢీ

టీ మీడియా,నవంబర్3, తల్లాడ:

తల్లాడ దేవరపల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాన్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. సత్తుపల్లి డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళుతుండగా, హైదరాబాద్ నుంచి తిరువూరుకు పచ్చల సీసాలతో వెళుతున్న డీసీఎం వ్యాన్ రెండు ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న తల్లాడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.



మందు పార్టీ.. పోలీసులను చూసి పరుగులు..

⏭ కరెంటు షాక్‌తో

ఇద్దరు విద్యార్థుల మృతి

టీ మీడియా, నవంబర్ 3, మొయినాబాద్:

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగారంలో స్నేహితుడి పుట్టిన రోజు సందర్భంగా చేసుకున్న మందు పార్టీ ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రాణాలు తీసింది. అర్ధరాత్రి సమయంలో పంటపొలాల్లో మందు పార్టీ చేసుకుంటుండగా పోలీసుల పెట్రోలింగ్ వాహనం రావడంతో విద్యార్థులు భయపడి పరుగులు తీశారు. ఓ రైతు తన పొలం చుట్టూ అడవి పందుల నుంచి రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. మృతులను ఉప్పర్‌పల్లికి చెందిన మోక్ష సాయిచరణ్(19), సనత్‌నగర్ డివిజన్‌లోని జయప్రకాష్ నగర్‌కు చెందిన యశ్వంత్(20)గా గుర్తించారు. ప్రాణస్నేహితులైన వీరిద్దరూ చిలుకూరు



రెవెన్యూలోని కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. వీద్దరితో పాటు మరో 8మంది కలిసి స్నేహితుడి పుట్టిన రోజు వేడుక చేసుకున్నారు. అనంతరం మద్యం సేవించేందుకు బీర్లు తీసుకుని పెద్దమంగారం రోడ్డులోని పద్మావతి ఫంక్షన్‌హాల్ వెనుకకు వెళ్లారు. మద్యం సేవిస్తుండగా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఫంక్షన్ హాల్ పక్కనుంచి వెళ్తూ రోడ్డుపై ఆగింది. పోలీసులు తమ వద్దకు వస్తున్నారని భయపడిన విద్యార్థులు అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇద్దరు విద్యార్థులు పక్కనే ఉన్న చేనులోకి వెళ్లేందుకు యత్నించారు. చేనుకు కంచెగా వేసిన జీఐ తీగలు తగిలి విద్యుదాఘాతంతో మృతిచెందారు.మిగతా స్నేహితులు అటు వెళ్లకుండా ఆగిపోయారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం తర్వాత బంధువులకు అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉప్పర్‌పల్లికి వచ్చి మోక్ష చరణ్ మృతదేహానికి నివాళులర్పించారు. మోక్ష చరణ్ తల్లిని ఓదార్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. పెద్దమంగారం రెవెన్యూలో బి.పెంటారెడ్డికి చెందిన 2 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన బి.రాజిరెడ్డి కౌలుకు తీసుకుని పందుల నుంచి పంట రక్షణ కోసం జీఐ వైర్‌తో కంచె ఏర్పాటు చేసుకున్నారు.

జీతం కావాలంటే రాజీనామా చేయాలి

⏭ సర్పంచ్ బెదిరింపులు


టీ మీడియా, నవంబర్ 3, మధిర:

మండలం జాలముడి గ్రామపంచాయతీలో దారుణం వెలుగు చూసింది. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న దళిత బహుళ ప్రయోజన కార్మికుడిని సర్పంచ్ కులం పేరుతో దూషిస్తూ, జీతం కోసం వేధిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.అసలేం జరుగుతోంది?లిజాలముడి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న బహుళ ప్రయోజన కార్మికుడు ప్రతిరోజూ పారిశుధ్య పనులతో పాటు పంచాయతీ అప్పగించిన పనులన్నీ చేస్తున్నారు. అయినా గత కొన్ని నెలలుగా అతనికి జీతం అందడం లేదు. జీతం చెక్కుపై సంతకం కోసం సర్పంచ్ వద్దకు వెళ్తే సంతకం చేయడానికి నిరాకరిస్తున్నారని బాధితుడు వాపోతున్నారు.

చెక్కుపై సంతకం చేయమని అడిగితే సర్పంచ్ గారు 'నువ్వు దళితుడివి, నీ ఇష్టం వచ్చింది చేసుకో' అంటూ కులం పేరుతో దూషిస్తున్నారు. నీ జీతం నీకు ఇస్తాం కానీ నువ్వు ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు" అని బాధిత కార్మికుడు కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు.

రాజీనామా కోసం ఒత్తిడి ఎందుకు?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహుళ ప్రయోజన కార్మికుడిని తొలగించే అధికారం సర్పంచ్ కు లేదు. అందుకే జీతం ఆపి, వేధించి, బలవంతంగా రాజీనామా చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. జీతం లేక కుటుంబాన్ని పోషించలేక బాధితుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోజూ పని చేయించుకుంటూ జీతం ఇవ్వకపోవడం,



రాజీనామా చేయమని బెదిరించడం దారుణం. ఇది కార్మిక చట్టాలకు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి విరుద్ధం" అని ఓ దళిత సంఘం నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులు స్పందించాలి

ఈ విషయంపై మండల పంచాయతీ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరపాలని, బాధిత కార్మికుడికి రావాల్సిన జీతం వెంటనే ఇప్పించాలని, కులం పేరుతో దూషించి రాజీనామా కోసం బెదిరిస్తున్న సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, డిమాండ్ చేస్తున్నాయి.

వాసిరెడ్డి పద్మ కుమార్తె మేఘన విజయం



⏭ 540 ఓట్ల మెజారిటీతో గెలుపు

టీ మీడియా,నవంబర్3, జగ్గయ్యపేట:

కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వాసిరెడ్డి పద్మ కుమార్తె మేఘన విజయం సాధించారు. 31వ వార్డు నుంచి బరిలోకి దిగిన ఆమె తన సమీప ప్రత్యర్థిపై 540 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఈ ఫలితం వెలువడింది.ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన వాసిరెడ్డి పద్మ కుమార్తె మేఘన ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా ఆసక్తి కలిగించింది. జనసేన పార్టీ తరఫున 31వ వార్డు నుంచి పోటీ చేసిన ఆమె ఓట్ల లెక్కింపులో ఆధిక్యం కనబరిచి విజయాన్ని అందుకున్నారు.మేఘన గెలుపు వార్త వెలువడటంతో జనసేన పార్టీ శ్రేణులు, కూటమి అభిమానులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. ఎన్నికల ఫలితంతో జగ్గయ్యపేటలో జనసేన శ్రేణుల్లో సందడి నెలకొంది.కాగా వాసిరెడ్డి పద్మ.. 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి జగ్గయ్యపేట టికటటట్ ఆశించారు. పార్టీ హైకమాండ్ అందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో.. ఎన్నికల తర్వాత నుంచి ఆ పార్టీకి దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆమె కుమార్తె మున్సిపల్ ఎన్నికల్లో జనసేన నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి విజయం సాధించడం చర్చనీయాంశంగా మారింది.

జగన్ కోటలో టీడీపీ జెండా..

⏭ పులివెందుల లో కూటమి ఘనవిజయం..

టీ మీడియా,నవంబర్3, పులివెందుల :



వైఎస్ కుటుంబానికి తిరుగులేని రాజకీయ కంచుకోటగా ఉన్న కడప జిల్లా పులివెందుల మున్సిపాలిటీలో కూటమి చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు వైసీపీకి కంచుకోటగా ఉన్న పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయదుందుభి మోగించింది. వైఎస్ జగన్ సొంత నియోజకవర్గ కేంద్రమైన పులివెందులలో కూటమి సాధించిన ఈ ఘన విజయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని టీడీపీ అభ్యర్థి గీతాకుమారి ఏకంగా 13,875 ఓట్ల రికార్డు స్థాయి మెజార్టీతో కైవసం చేసుకున్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని వార్డుల ఫలితాల్లోనూ కూటమి ప్రభంజనం స్పష్టంగా కనిపించింది.

పట్టభద్రులూ.. ఓటు నమోదులో నిర్లక్ష్యం వద్దు

టీ మీడియా,నవంబర్03,సింగరేణి(కారేపల్లి):



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ తెలిసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయవద్దని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టు అజ్మీరా వీరన్న కోరారు.మంగళవారం పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఆశించిన స్థాయిలో ముందుకు రాకపోవడం విచారకరమన్నారు.ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికకు కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాల్సి రావడం పట్ల కొందరు పట్టభద్రుల్లో నిరాసక్తత కనిపిస్తోందన్నారు.దీనికితోడు ఓటరు నమోదు సమయంలో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు కూడా పట్టభద్రులకు ఇబ్బందిగా మారుతున్నాయని పేర్కొన్నారు.నిరుద్యోగులు,ఉద్యోగులు,పట్టభద్రుల సమస్యలను చట్టసభల్లో బలంగా వినిపించే వ్యక్తిని శాసనమండలికి పంపేందుకు ఓటు హక్కు కీలకమన్నారు.విద్యావంతులు రాజకీయ,ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకైన పాత్ర పోషించినప్పుడే సమర్థవంతమైన నాయకత్వం వెలుగులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు గడువులోగా ఓటరుగా నమోదు చేసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని అజ్మీరా వీరన్న పిలుపునిచ్చారు.

సూపరింటెండెంట్‌గా డాక్టర్ శేషారెడ్డిని నియమించాలి

⏭ ఆదివాసి జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ .

టీ.మీడియా,నవంబర్3.,చింతూరు:



చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో సూపరింటెండెంట్ కం డిప్యూటీ డీఎంహెచ్‌వోగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ శేషారెడ్డిని చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ పోలవరం జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గతంలో చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించిన సమయంలో డాక్టర్ శేషారెడ్డి గిరిజన ప్రజలకు విశేష వైద్య సేవలందించారని జల్లి నరేష్ పేర్కొన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు వైద్య సేవలు చేరువయ్యేలా కృషి చేశారని, ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలు, భౌగోళిక పరిస్థితులు, ఇక్కడి వైద్య సదుపాయాల అవసరాలపై ఆయనకు మంచి అవగాహన ఉందని తెలిపారు. పోలవరం జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని పరిశీలించి, డాక్టర్ శేషారెడ్డిని చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించేలా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బాణసంచా విక్రయాలకు అనుమతులు

⏭ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

టీ.మీడియా,నవంబర్3,చింతూరు:



డివిజన్ పరిధిలో బాణసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిట్టపులి నరేంద్ర పడాల్, స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో పాటు సురక్షితంగా జరుపుకునేలా బాణసంచా విక్రయదారులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాణసంచా దుకాణాల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

బాణసంచా దుకాణాల ఏర్పాటుకు పాటించాల్సిన నిబంధనలు సూచించారు . రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల నుంచి అవసరమైన ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందాలని .జనావాసాలకు దూరంగా, విశాలమైన బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు .చిన్నపిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే బాణసంచా కాల్చాలని, కాటన్ దుస్తులు ధరించి, వదులుగా ఉండే సింథటిక్ దుస్తులకు దూరంగా ఉండాలని, బాణసంచా కాల్చేప్రదేశంలోనీరు,ఇసుకఅందుబాటులోఉంచ కోవాలన్నారు. వెలగని టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయరాదన్నారు.చేతిలో పెట్టుకొని బాణసంచా కాల్చడం, ఇతరులపైకి విసరడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడరాదన్నారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, అగ్నిమాపక శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు బాణసంచా దుకాణాల అనుమతులు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహించే వారిపై, భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రమాదరహితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ప్రాజెక్టు అధికారి చిట్టపులి నరేంద్ర పడాల్,కోరారు.

విద్యుత్ వినియోగదారుల దినోత్సవ వేడుకలు



టీ మీడియా ,నవంబర్ 3 ,సంగారెడ్డి :

టీజీఎస్పీడీసీఎల్ సంగారెడ్డి సర్కిల్ కార్యాలయ ఆవరణలో వినియోగదారుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ సుధీర్ కుమార్, డీఈటీ డి. శ్రీనివాస్, సంగారెడ్డి డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామస్థులు అధికారులతో బహిరంగ చర్చ నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సరఫరా, సేవల నాణ్యత తదితర అంశాలపై తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

ఎడతెరిపిలేని వాన

● వరి పంటకు నష్ట ప్రమాదం

టీ మీడియా, నవంబర్ 3 ,కూసుమంచి:

మురుసు తుఫాన్ ప్రభావంతో పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపిలేని వాన కురుస్తుంది. దీంతో రోజువారి కూలి పనులకు వెళ్ళువారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంతో వరి పంటకు తీవ్ర నష్టం ఏర్పడి ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పాలేరు రిజర్వాయర్ చుట్టూ పరిసర ప్రాంతం గ్రామాలైన పాలేరు, నరసింహోర గూడెం, గురువాయి గూడెం, కొత్తూరు, ఎర్రగడ్డ తండా, దుబ్బ తండ, తదితర గ్రామాలతో పాటు, పాలేరు పాత కాలువ ఆయకట్టు పరిధిలోని నాయకన్ గూడెం, హత్య తండా, మల్లాయిగూడెం, జుజ్జులరావు పేట, పెరిక సింగారం, జెక్కేపల్లి, గొరిల్లా పాడు తండా, మల్లేపల్లి, తదితర గ్రామాలతో పాటు నేలకొండపల్లి, మండలంలోను వరి పంట అధిక సాగులో ఉంది. అయితే కురుస్తున్న వర్షంతో ప్రధానంగా కోత దశకు వచ్చిన వరి పంట దెబ్బతిని, వాలిపోవడం, మొలకెత్తడం వంటి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎవరు బయటకు వెళ్ళకూడదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

మంత్రిని ఆహ్వానించిన కురుమూర్తి దేవాలయ కమిటీ



టీ మీడియా, డిసెంబర్ 3, చిన్న చింతకుంట:

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ చిన్నచింతకుంట మండలంలోని శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కి అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కార్యనిర్వాహరణ అధికారి ఈవో మదనేశ్వర్ రెడ్డి , ఆలయ చైర్మన్బత్తుల బాలరాజు, ఆలయ ధర్మకర్తల మండలి మైపాల్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల అల్టిమేటం



టీ మీడియా, నవంబర్ 3, నారాయణఖేడ్ :

ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సమస్యలు డిసెంబర్ 15 లోపు పరిష్కారం చేయకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని నిజాంపేట్ మరియు అన్ని మండలాల్లో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్స్ కి సిఐటియు ఆశ యూనియన్ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో అధికారంలోకి వస్తే 18000 ఫిక్స్ వేతనం పెంచుతామని ఈఎస్ ఐ –పి ఎఫ్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు ఆశ వర్కర్లో గ్రామాల్లో పట్టణాల్లో గర్భిణీలకు సేవలందిస్తూనే కరోనా మహమ్మారిని అరికట్టడంలో ఆశలు కీలకపాత్ర పోషించారు గ్లోబల్ లీడర్స్ అని ప్రకటించారు ఇది పేరుకు మాత్రమే సబ్ సెంటర్ డ్యూటీలో ఏఎంసి పిఎంసి ఎగ్జామ్ డ్యూటీలు ఫ్రైడే లెప్రసి పాల్స్ పోలియో ప్లాంట్ సేవలు ఆశ లు అందిస్తున్నారు ఇన్ని సేవలు చేస్తున్న శిక్షడు వేతనం లేదు ఎలాంటి సదుపాయాలు లేవు కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే డిసెంబర్ 15 తర్వాత నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వజ్రమని,స్వరూప,ఎలీషా, భారతి కృష్ణవేణి ,విట్టా బాయ్, లక్ష్మీబాయి, జనాభాయి, సాయమ్మ, పుణ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్



టీ మీడియా ,నవంబర్ 3, నారాయణఖేడ్:

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కొన్ని ఏళ్లుగా వెంటాడుతున్న విద్యుత్ ప్రమాద భయానికి మంగల్పేట ముదిరాజ్ గల్లీలోని కాలనీ వాసులకు ఉపశమనం లభించింది. ఇళ్లపై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను కాలనీవాసులు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సమస్యాత్మక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ ఏడీ, ఏఈలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సురక్షితంగా సవరించారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన సమస్యను పరిష్కరించడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ను కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా సహకరించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, విద్యుత్ శాఖ ఏడీ, ఏఈలకు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కేశఖండన వేడుకల్లో డాక్టర్ డి. ఓం ప్రకాష్



టీ మీడియా, నవంబర్ 3, నారాయణఖేడ్ :

నాగల్గిద్ద గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మేత్రి రమేష్ కుమారుడు, కుమార్తె కేశఖండన కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సేవకులు, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓం ప్రకాష్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్కి సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, కెవిపిఎస్ జిల్లా నాయకులు గణపతి, అంబాదాస్ పాటిల్, మధు తదితరులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు

టీ మీడియా, నవంబర్ 3, నారాయణఖేడ్ :

నారాయణఖేడ్ మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు అందిస్తూ పంటల సాగు విషయంలో అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలు, అభివృద్ధి పనులపై సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి రామ్ జీ పథకం ద్వారా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులను గుర్తించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు ఏయే అవసరాలు ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు, తీర్మానాలను రూపొందించి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చనున్న నేపథ్యంలో గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, పక్కా ప్రణాళికతో తీర్మానాలు పంపాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు



సమన్వయంతో పనిచేయాలని, గ్రామాల అవసరాల మేరకు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మండలానికి సంబంధించిన సర్పంచులు కార్యదర్శులు, మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శాసనసభ్యులు

టీ మీడియా ,నవంబర్ 3 ,నారాయణఖేడ్:

శంకరంపేట మండల కేంద్రంలో డీసీసీబీ ఆధ్వర్యంలో, మండల పరిధిలోని కమలాపూర్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు .ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం గ్రేడ్–ఏ రకం ధాన్యానికి క్వింటాల్కు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్కు రూ.2,441 చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు దళారుల బారిన పడకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, రైతులకు సకాలంలో మద్దతు ధర అందేలా సంబంధిత అధికారులు, సొసైటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండలానికి



సంబంధించిన సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు, డీసీసీబీ అధికారులు, సొసైటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

⏭ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్

టీ మీడియా,నవంబర్03, సింగరేణి(కారేపల్లి):

సమాజంలో పేదలు వివిధ రూపాల్లో దోపిడీకి గురవుతున్నారని,సంఘటిత ప్రతిఘటనతోనే దోపిడీకి అంతం పలకగలమని సీపీఐ(ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్నారు.మంగళవారం కారేపల్లి మండలం శాంతినగర్లో పోట్ల రామనరసయ్య 50వ వర్ధంతి సభ నిర్వహించారు.భూక్యా శివనాయక్ అధ్యక్షతన జరిగిన సభలో అశోక్ మాట్లాడారు.ఓపెన్కాస్ట్ గనుల కారణంగా శాంతినగర్,టేకులగూడెం తదితర గిరిజన గ్రామాల ప్రజలు సాగు చేసుకుంటున్న వందలాది ఎకరాల భూములను కోల్పోయారని పేర్కొన్నారు.ఓపెన్కాస్ట్లతో ఈ ప్రాంతం ఆశించిన అభివృద్ధికి నోచుకోకపోగా మట్టిదిబ్బలు మాత్రమే మిగిలాయని విమర్శించారు.భూములు కోల్పోవడంతో గిరిజనులకు ఉపాధి అవకాశాలు కూడా సన్నగిల్లాయని ఆవేదన వ్యక్తం చేశారు.విదేశీ,స్వదేశీ కార్పొరేట్ శక్తులు,సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.భూమి కోసం,భుక్తి కోసం,దేశ విముక్తి కోసం



సాగిన విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు.వారి ఆశయ సాధనకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు చంద్రయ్య, బాలకృష్ణ, వెంకన్న, హరిబాబు, రాంబాబు, రాధా, గురువమ్మ,రాజు,బచ్చల కృష్ణ,రవి,మేస్త్రి వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్ బీ ఐ టీ లో “ఆరంభ్” స్వాగత వేడుకలు



టీ మీడియా,నవంబర్3, ఖమ్మం:

తమ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ “ఆరంభ్” ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించామని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కళాశాల దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో క్రమశిక్షణ, పట్టుదల, నైపుణ్యాభివృద్ధి మరియు సృజనాత్మక ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు కేవలం అకడమిక్ విద్యకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥ ధాత్రి తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక వేదికలు మరియు ప్లేస్మెంట్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్ రహిత కళాశాల గా తమకు ఉన్న పేరును నిలబెడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తాము నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు మరియు వినోద కార్యక్రమాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి, కళాశాల వాతావరణానికి అలవాటు పడేందుకు సహకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, గంధం శ్రీనివాస్ రావు, ఏ. వి. వి.శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

⏭ జిల్లా కలెక్టర్ అంకిత్

టీ మీడియా,నవంబర్3, కొత్తగూడెం:

కొత్తగూడెం మేదరబస్తీలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, రోజువారీ హాజరు శాతం, ఉపాధ్యాయుల హాజరు, బోధనా విధానాలు, విద్యా ప్రమాణాల అమలు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు నిర్దేశిత అభ్యసన లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి డిజిటల్ తరగతి గదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ బోధనా విధానాలను సమీక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పాఠ్యాంశాలపై అవగాహన, చదివే సామర్థ్యం, అభ్యసన స్థాయిని పరిశీలించారు. నిర్ణీత గడువులోగా సిలబస్ పూర్తి చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతుల ద్వారా వారి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు.గత సంవత్సరం పదవ తరగతిలో 86 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రధానోపాధ్యాయులు కలెక్టర్కు వివరించగా, ఈ ఏడాది ఉత్తీర్ణత



శాతాన్ని మరింత పెంచేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రతి సబ్జెక్టులో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలో మొత్తం 380 మంది విద్యార్థులు చదువుతున్నట్లు అధికారులు వివరించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు బి వి ఎల్ కుమార్, బోధన బోధ నేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యం, విద్యకు పెద్దపీట



● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టీ మీడియా, నవంబర్ 3, కూసుమంచి

సంక్షేమ కార్యక్రమాలతో పాటు వైద్య, విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం గంగబండ తాండా వద్ద రూ.45.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకటో బ్లాక్ స్లాబ్ సెంట్రింగ్, స్టీల్ ఫ్యాబ్రికేషన్ పనులు జరుపుతున్నట్లు, రెండో బ్లాక్ స్లాబ్ వేసినట్లు అధికారులు తెలిపారు. రెండో బ్లాక్ కాలం కాంక్రీట్ పనులు జరుగుతున్నట్లు మంత్రికి వివరించారు. నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవాళ్ల పిల్లలకు కూడా ఉన్నతమైన విద్యను అందించడంతో పాటు, పేదవాడికి రోగమొస్తే నయం చేసుకునే ఆర్థిక స్థోమత లేని పరిస్థితుల్లో రోడ్డున పడకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో అవసరమైన ప్రతిచోటా 100 పడకల ఆసుపత్రులతో పాటు మౌళిక వసతులను ఏర్పాటు చేస్తూ, ఆసుపత్రుల రిక్రూట్మెంట్ బట్టి డాక్టర్లను కూడా కేటాయిస్తున్నామని తెలిపారు.గతంలో పేదవాడికి జబ్బు చేస్తే "అయ్యో.. ఇంత పెద్ద జబ్బు చేసింది, వైద్యం చేయించుకోవడానికి నా దగ్గర డబ్బు ఏముంది, నాకు చావే గతి" అనే రోజులు ఉండేవని, కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి పూర్తి భద్రత, భరోసా కల్పిస్తున్నామని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం తీసుకునే వారికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ధనికులకు ఏ రకమైన వసతులు అందుబాటులో ఉన్నాయో, అదే విధంగా పేదవాళ్లకు కూడా వైద్య, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో సైతం వైద్య రంగానికి కావలసిన పూర్తి మౌళిక వసతులను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.మంత్రి పర్యటన సందర్భంగా డీసీహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వైద్య శాఖ ఈఈ టీ. ఉమామహేశ్వర రావు, కూసుమంచి తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పాలేరు బస్టాండ్‌కి మహర్దశ



● 20 లక్షల తో బీటీ నిర్మాణం

టీ మీడియా, నవంబర్ 3, కూసుమంచి:

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాలేరు బస్టాండ్ ఆవరణములో నెలకొన్న పలు సమస్యలు పరిష్కారం జరగడంతో మహర్దశ సంతరించుకుంది. దీంతో ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా ప్రయాణికులు, పాలేరు ప్రజలు ఎదురుచూస్తున్న బస్టాండ్ అభివృద్ధి ఎంతకీ నెరవేరలేదు. బస్టాండ్ ఆవరణమంతా గుంతలుగా అపరిశుభ్రంగా ఉండడంతో, వర్షాకాలంలో ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గుంతలో వర్షపు నీరు చేరడంతో ఈగలు దోమలు చేరి ప్రయాణికులు, బస్టాండ్ ఆవరణంలోని వ్యాపారులు, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉండేది. బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన పాలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విషయాన్ని ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

నాయకుల విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి, బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. మంత్రి సూచనలతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు పాలేరు బస్టాండ్ అభివృద్ధి కి శ్రీకారం చుట్టారు. 20 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుపుతూ, బస్టాండ్ ఆవరణమంతా తవ్వకాలు జరిపి, పలు లేయర్లు కంకర పరిచి, డి బి ఎం పనులు పూర్తి చేశారు. ఆర్ అండ్ బి శాఖ డి ఈ భగవాన్, ఏ ఈ పృథ్వీరాజ్ పనులు జరిపిస్తున్నారు. దాంతోపాటు ఇంకా బస్టాండు ముందు ఆవరణములో త్వరలో బి టి నిర్మాణ పనులు జరగనున్నవి.

ఏళ్ల తరబడి ఎదురుచూసిన పాలేరు బస్టాండ్‌లో సమస్యలు తొలగి, సుందరంగా మారనుండడంతో పాలేరు గ్రామ సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు బత్తుల నరసయ్య, బాలాజీ, పాలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త పుల్లారెడ్డి స్వామి, బత్తుల ఉప్పయ్య, అద్దంకి కోటాచారి, బత్తుల అంజయ్య, సాయిని వెంకన్న, పడిశాల ఏడుకొండలు, గోపే వీరస్వామి, మదర్, చాంద్ పాషా, ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు దిశ నిర్దేశం చేయండి



● అధికారులకు ఎమ్మెల్యే సూచన

టీ మీడియా ,నవంబర్ 3 ,దేవరకద్ర:

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, కరువు ముప్పు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, తాగునీటి అవసరాలు తదితర కీలక అంశాలపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో, వాటి పరిస్థితులపై గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జియంఆర్వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు సంబంధిత శాఖల అధికారులు తగిన సూచనలు, సలహాలు అందించాలన్నారు.రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయంలో నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలు, రైతులకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ సాగు విధానాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారుఅలాగే కరువు నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన కూలీలకు పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు.ఆయా శాఖల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రైతులు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యాచరణ గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, గ్రామీణ ఉపాధి వంటి కీలక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ,కరువు సంబంధించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించడం, సమస్యలను ముందుగానే గుర్తించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం ద్వారా రానున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని,

ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకి ఉచిత యూనిఫామ్ పంపిణీ



టీ మీడియా, నవంబర్ 3 కూసుమంచి:

పభుత్వ విద్యాసంస్థల్లో విద్యను బలోపేతం చేసేందుకు పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గిస్తూ, అనేక సంక్షేమ పథకాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వశీ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్, సాక్సులు, ఐడీ కార్డులు, బెల్టులు, యూనిఫామ్‌లను కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు, మండల విద్యాశాఖాధికారి రావెళ్ల వీరస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారుఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రావెళ్ల వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో చదువుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి ఉండకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలు ఎంతో విలువైనవని తెలిపారు. ఉచిత విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి, యూనిఫామ్‌లను అందించడం ద్వారా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ వీరభద్ర రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో ఈ వీ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు



టీ మీడియా ,నవంబర్ 3 ,కూసుమంచి:

దేశవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్, బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకోసం పంచాయతీరాజ్ శాఖ, సీ ఈ ఎస్ ఎల్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. న్యూఢిల్లీలో జరిగిన ఈ ఒప్పందం ద్వారా, గ్రామ పంచాయతీ పరిధిలోని ఖాళీ భూముల్లో కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. దీంతో గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం లభించడంతో పాటు, పెట్రోల్, డీజిల్ పై ఆధారపడటం తగ్గుతుంది. ప్రస్తుతం దేశంలో 29,151 పబ్లిక్ ఈవీ చార్జింగ్ కేంద్రాలు ఉండగా, ఈ సదుపాయాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడమే
లక్ష్యంగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● సీఐ మురళి సూచనలు

టీ మీడియా, నవంబర్ 3 ,ముదిగొండ:



తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ముదిగొండ మండల ప్రజలు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ ఎస్సైచ్ఓ, సీఐ మురళి ఒక ప్రకటనలో సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయినందున భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ముఖ్యంగా వర్షాల సమయంలో వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లే ప్రమాదకర ప్రాంతాలకు ఎవరూ వెళ్లకూడదని ఆయన స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిలిచిన రహదారులు మరియు బ్రిడ్జిలపై ప్రయాణాలు చేయవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద నిలబడకూడదని హెచ్చరించారు. వర్షాల తీవ్రత దృష్ట్యా పిల్లలు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకుండా, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని పిలుపునిచ్చారు. మండలంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే స్థానిక పోలీసులను లేదా అత్యవసర సహాయక బృందాలను సంప్రదించాలని సీఐ మురళి గారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పై కేసును కొట్టివేసిన న్యాయస్థానం



టీ మీడియా, నవంబర్ 3,పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో గత బి ఆర్ ఎస్ హయాంలో పాలకులు మూడు సంవత్సరాల కిందట పెబ్బేరు మున్సిపాలిటీలోనీ వనపర్తి రోడ్డు విస్తరణలో బాగంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు పోగొట్టుకొన్న బాధితులకు భరోసా ఇచ్చి వారికి న్యాయం చేయాలని బాధితుల తరపున నిలబడి నిలదీసినందుకు బి ఆర్ ఎస్ మున్సిపల్ పాలక వర్గం అక్రమంగా సెక్షన్ 174 సిఆర్ పీసి యు/సి 341 290 ఎ/డబ్లు 34 ఐపిసి పలు సెక్షన్ ల కింద 14 మంది కాంగ్రెస్ నాయకుల పై కేసు నమోదు చేశారు అప్పటినుండి కోర్టుల చుట్టూ తిరుగుతూ వున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం వనపర్తి కోర్టుకు హాజరు అయ్యారు విచారణ జరిపిన న్యాయస్థానం 14 మంది పైన వున్న కేసును అక్రమం అని గుర్తించి కేసును కొట్టివేసిన జిల్లా జడ్జి కోర్టు కేసు టేకప్ చేసిన న్యాయవాదులు తిరుపతయ్య త్రినాథ్ లకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.